# ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



శుక్రవారం 28 జూన్ 2024 , పేజీలు 08


పురపాలక సంఘ అభివృద్ధికి

## సమిష్టిగా కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాలప్రతినిధి,జూన్ 27, సూర్య మేజర్ న్యూస్**

నస్పూర్ పురపాలక సంఘ అభివృద్ధికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపల్ కమీషనర్ చిట్యాల సతీష్, మున్సిపల్ చైర్పర్సన్ సురిమిళ్ళ వేణుతో కలిసి కార్యాలయంలోని వివిధ విభాగాలతో పాటు ప్రజాపాలన సేవా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను అధికారులు సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వార్డులలో మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటిని అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని, వీధి దీపాల నిర్వహణ పకడ్బందీగా ఉండేలా చూడాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలలో పూడిక లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, పారిశుధ్య నిర్వహణలో భాగంగా డ్రైడే కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించి దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్దిదారులకు పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రజాపాలన సేవా కేంద్రానికి వచ్చే దరఖాస్తుదారుల సందేహాలు నివృత్తి చేయాలని తెలిపారు. డంపింగ్ యార్డును సందర్శించి ప్రతి రోజు మున్సిపల్ పరిధిలోని ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని నర్సరీని సందర్శించి మొక్కలు నాటేందుకు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలను సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





ఈవీఎం గోదాం వద్ద

## నిరంతరం పటిష్ట భద్రత కొనసాగింపు

**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్**

**- వివిధ రాజకీయ నాయకుల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాంల పరిశీలన**

నిర్మల్ జూన్ 27, సూర్య మేజర్ న్యూస్

జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో గల ఈవీఎం గోదాంను గురువారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి వివిధ రాజకీయ నాయకుల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ఈవీఎం గోదాం వద్ద నిరంతరం పటిష్ట భద్రతను కొనసాగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్, ముధోల్, ఉట్నూర్ ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, జివాకర్ లు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రావణ్ రెడ్డి, రమేష్ మజార్, సయ్యద్ హైదర్, నరేష్ లు, భద్రతా సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# అధికారులు అప్రమత్తంగా ఉండాలి...జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 27 జూన్ సూర్య మేజర్ న్యూస్**

వర్షాకాలం నేపథ్యంలో అధికారలంతా మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల భవన సముదాయంలోగల సమావేశమందిరంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్, ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వరరావు, డిఎస్పి సదయ్యలతో కలిసి కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో రహదారులు, నీరు, విద్యుత్ వంటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. రహదారులు, భవన శాఖ అధికారులు, అటవీశాఖ అధికారులు, పంచాయతీ రాజ్ అధికారులు సమన్వయం చేసుకుంటూ రహదారుల రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. పూర్తికాని రహదారులు, వంతెనల పనులను వెంటనే చేపట్టాలన్నారు. అలాగే గ్రామాల్లో విద్యుత్ నిరంతరం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ



అధికారులకు తెలిపారు. విద్యుత్ సౌకర్యం లేని గ్రామాల్లో సౌర విద్యుత్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాల వల్ల విద్యుత్ సౌకర్యానికి ఇబ్బందులు వస్తే వెంటనే పునరుద్ధరించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ విద్యుత్ సౌకర్యానికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. వర్షాకాలంలో ముఖ్యంగా నీటి విషయంలో అప్రమత్తంగా ఉండాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. పైపులకు లీకేజీలు వుంటే వెంటనే మరమ్మతులు చేయించాలని తెలిపారు. పోలీసు అధికారులు వరదల సమయంలో నిత్యం జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎమర్జెన్సీ బృందాలను అప్రమత్తం చేసి వరద నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సూర్య

శుక్రవారం 28 జూన్ 2024

### పెద్ద కర్మ కార్యక్రమంలో పాల్గొన్న

## కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఆత్రం సుగుణక్క

**జైనూర్ జూన్27 సూర్య మేజర్ న్యూస్**



నార్నూర్ మండలం బీంపూర్ గుంజాల గ్రామానికి చెందిన అంబుబాయి ఇటీవల గుండె నొప్పితో మృతి చెందింది.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణక్క గురువారం వారినివాసానికి వెళ్లి పెద్ద కర్మ కార్యక్రమానికి హాజరై అంబుబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంభ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చారు.ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్రం భాస్కర్, మండల కన్వీనర్ అర్లి అశోక్, యూత్ ప్రెసిడెంట్ ముస్రం,దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### గ్రంథాలయాన్ని

## పునరుద్ధరించండి

### - ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కి వినతి పత్రం

**బోథ్, జూన్ 27,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ పట్టణంలో లైబ్రరీ శితిలావస్థకు చేరడవల్ల వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఇక్కడ లైబ్రరీ పోటి పరీక్షలకు అవసరమైన ఎలాంటి పుస్తకాలు లేకపోవడం వల్ల దూర ప్రాంతాలకు వెళ్లి ఆర్థిక భారంతో తీవ్ర కష్టాలను ఎదుర్కొంటున్నారు.బోథ్ నియోజకవర్గ కేంద్రంలో లైబ్రరీ ఉన్నపటికీ నేటికీ కనీస అవసరలకు కూడ పనికి రాకపోవడం దురదృష్టకరమని,ఇప్పటికైనా ఎమ్మెల్యే విద్యార్థులకు, నిరుద్యోగులకు న్యాయం చేకూరేలా వెంటనే పూర్తి స్థాయిలో లైబ్రరీని ఏర్పాటు



చేయాలని అఖిల భారత విద్యార్థి సమైక్య మండల అధ్యక్షుడు మున్సిఫ్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో సౌకర్యాలు పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి

**తలమడుగు,జూన్ 27,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని అమ్మ ఆదర్శ పాఠశాలను గురువారం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందజేసిన బెంచీలు బ్లాక్ బోర్డ్ ల గూర్చి పాఠశాల ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీవో చంద్రశేఖర్ ఎ పి ఎం మేఘమాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రావు ప్రైమరీ పాఠశాల హెడ్మాస్టర్ వెంకటరమణ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహించ వద్దు..మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్



**తలమడుగు,జూన్ 27,సూర్య మేజర్ న్యూస్**

మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో పంచాయతీ రాజ్ కార్యదర్శులకు ఈజీఎస్ ఐ కె పి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ. వచ్చే హరితహారం లో మొక్కలు నాటే ప్రదేశాలను ఇప్పటినుండే ఎంపిక చేసుకుని ఉంచాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా గూర్చి ఇంటింటి సర్వే నిర్వహించాలని సిబ్బంది వివరించారు. ఐ కె పి ద్వారా డ్వాక్రా గ్రూప్ మహిళలకు అందుతున్న రుణాల గురించి అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎప్పుకప్పుడు పారిశుద్ధ పనులను పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మేఘమాల ఎపిఎం స్వామి పంచాయతీ రాజ్ కార్యదర్శులు ఈజి ఎస్ ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - శివాలయ రోడ్డు పనులకు భూమి పూజ

### - ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**సూర్య మేజర్ న్యూస్ సిరికొండ**

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.బుధవారం సిరికొండ మండలకేంద్రంలోని ఎంఆర్ఓ కార్యాలయంలో 32 మంది లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అంద జే శారు. ముందుగా శివాలయానికి రోడ్డు పనులకు భూమి పూజ చేశారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తోందన్నారు. పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ఎకైక ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. త్వరలో కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపా యలతో పాటు తులం బంగారం ఇస్తామన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పి స్తున్నామని,త్వరలో 2500 వేలు అందజేస్తామన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి పథకం ఒక వరమని పేర్కొన్నారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం శివాలయానికి రోడ్డు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.గ్రామాల అభి వృద్దే లక్ష్యంగా ప్రభుత్వం



కృషి చేస్తుందన్నారు.త్వరలో ప్రతి గడప గడపకు వెళ్లి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తామ న్నారు.ఇటీవల మృతి చెందిన ఆర్మీ జవాన్ కుటుంబాన్ని పరా మర్శించారు. ఆర్మీ జవాన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.మృతి పట్ల సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నా యకులు, గ్రామ పటేల్‌లు, గ్రా మస్తులు తదితరులు పాల్గొ న్నారు.

### బోథ్ మండల కేంద్రంలో శితిలావస్థలో ఉన్న

## ప్రభుత్వ కార్యాలయాలకు నూతన భవనాలు నిర్మిస్తాం

### - బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**బోథ్, జూన్ 27,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో బోథ్ శాసన సభ్యులు అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 109 మంది లబ్ధిదారులకు రూ.1,00,116 చొప్పున మొత్తం కోటి రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ కృషితో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి అంచెలంచెలుగా అభివృద్ధి పథంలో నడిచిందని ఇటు ప్రజలందరికీ ఆపద్భాంధవులుగా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిలిచారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 6 నెలల్లోనే పాలనలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. బోథ్ ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే కాంట్రా వాగు నిర్మిస్తానని ఇచ్చిన హామీని వాగు నిర్మించి సకాలంలోనే హామీని నెరవేర్చుకున్నానని అన్నారు. అదేవిధంగా త్వరలోనే బోథ్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల నూతన భవనాలు కూడా నిర్మిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.



### రోడ్డు నిర్మానం పూర్తి చేయాలి..

కైలాస్ టేకిడి ఆలయానికి రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలని, అదేవిధంగా ఈ ప్రాంతాన్ని ఎకో టూరిజం కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి ఆత్మ మాజీ చైర్మన్ మల్లెపూల సుభాష్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జెడ్ పి టి సి సంధ్యారాణి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సోలంకి రుక్మన్ సింగ్ చిలుకూరి నరేందర్ మండల టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

### రోడ్డు మరమ్మతులు వెంటనే జరగాలి..



ఎమ్మెల్యే అనిల్ జాధవ్ తన పర్యటనలో బాగంగా బోథ్ నుండి సోనాల వెళుతుండగా సోనాల గ్రామం వద్ద గల రోడ్డు ఇటీవల కురిసిన అకాల వర్షాలతో కొట్టుకుపోయిన రోడ్డును పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడి రోడ్డుకు కావలసిన తక్షణ మరమ్మతులు చేపట్టి నూతన రోడ్డు కొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని కోరారు.

# గుడుంబా పై ఉక్కు పాదం

**- ఆసిఫాబాద్ అబ్కారి పోలీసుల వరుస దాడులు**

**- పట్టు పడితే కటకటాలే**



**తిర్యాణి ,జూన్27,సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండలంలో గడిచిన, రెండు నెలల కాలంలో ఆసిఫాబాద్ అబ్కారి పోలీసుల ఆధ్వర్యంలో, నాలుగు నుంచి ఐదు సార్లు వరుస దాడులు నిర్వహించారు, వీరు నిర్వహించిన దాడులలో సుమారు ఇప్పటివరకు 5వేల లీటర్ల నుండి 6000, లీటర్ల బెల్లం పానకాన్ని నేలమట్టం చేసి, గుడుంబా తయారీకి ఉపయోగించే పరికరాలను ధ్వంసం చేసి సిజ్ చేశారు.

## వరస దాడులు, పోలీసులకు పట్టుపడని గుడుంబా తయారీదారులు..



ముఖ్యంగా మండలంలోని గంభీరావుపేట గ్రామపంచాయతీలో గుడుంబా తయారీ ఎక్కువ ఉందన్న నమ్మదగిన సమాచారం మేరకు, ఆసిఫాబాద్ అబ్కారి పోలీసుల వరుస దాడులు నిర్వహించారు, ఓవైపు దాడులు కొనసాగుతున్న, గుడుంబా తయారీదారులు మాత్రం ఒకవైపు భయపడుతూనే మరోవైపు తమ తయారీని కొనసాగిస్తున్నారు, దీంతో అబ్కారి పోలీసుల వరుస దాడులు నిర్వహించి గుడుంబాను కట్టిడి చేశారు,వరుస దాడులు నిర్వహించినప్పటికీ గుడుంబా తయారు దారులు అప్రమత్తమై అబ్కారి పోలీసులకు పట్టు పడకుండా చాకచక్యంగా వ్యవహరిస్తున్నారు.



## పట్టుపడితే కటకటాలే..

మండలంలోని గంభీరావుపేట గ్రామపంచాయతీలో, గుడుంబా తయారీ అధికంగా ఉందని ఇక్కడ తయారైన గుడుంబా, వేరే గ్రామాలకు వెళ్తుందని, తమకు ఉన్న సమాచారంతోనే, తమ బృందంతో వరుస దాడులు నిర్వహిస్తూ వస్తున్నామని, అబ్కారి శాఖ ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్ తెలిపారు ఇంతకుముందు ఇదే గ్రామపంచాయతీలో దాడులు నిర్వహించినప్పుడు కొంతమంది వ్యక్తులపై కేసులు అయ్యాయని వారు ఇప్పటికి కూడా బైండోవర్‌లోనే ఉన్నారని పేర్కొన్నారు, ఒకవేళ బైండవరైన వ్యక్తులు ఇక మీదట పట్టుబడితే లక్ష రూపాయల, జరిమానాతో పాటు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటూ కటకటాల వైపు నడిపించుడే అని తెలిపారు.సమాజంలో ప్రజలు ఎవరు కూడా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు.

# మర్రి చెట్టు నుండి పాలు కారుతున్నాయని మహిళల పూజలు



**తలమడుగు,జూన్27,సూర్య మేజర్ న్యూస్**

మర్రిచెట్టు నుండి పాలు కారుతున్నాయని మహిళలు పూజలు చేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే మండలంలోని ఝరి గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఆవరణలో గల మర్రిచెట్టు నుండి పాలు కారుతున్నయన్న సంఘటన ఆలయానికి పూజకు వెళ్లిన భక్తుల ద్వారా తెలియడంతో మహిళలు పెద్ద ఎత్తున మర్రిచెట్టు వద్దకు చేరుకొని పూజలు నిర్వహించారు. ఇలాంటి సంఘటనలు ఇక్కడ ఎప్పుడు జరగలేదని ఇది భగవంతుని మహిమగా అక్కడి మహిళలు చెప్పుకుంటున్నారు.



# జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 27 జూన్ సూర్య మేజర్ న్యూస్**

అధికారులు పరిశ్రమల ఏర్పాటుకు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన అనుమతులిచ్చి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు.




గురువారం జిల్లాకేంద్రంలోని సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ కాన్ఫిరెన్స్ హాలులో నిర్వహించిన జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహక కమిటీ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రము జనరల్ మేనేజర్ రఘు, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ సజీవన్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, ఎల్డీఎం జోషి, డీటీవో రాంచందర్లతో కలిసి కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ టీజీఐపాస్ ద్వారా పలు పరిశ్రమలకు వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా పొందిన అనుమతులను పరిశీలించారు. పరిశ్రమలకు త్వరితగతిన అనుమతులు ఇచ్చి పారిశ్రామిక రంగ అభివృద్ధికి తోడ్పడాలని అధికారులకు సూచించారు. సేవారంగమునకు సంబంధించి 5 ఎస్సీ యూనిట్లకు రూ. 17.96 లక్షలు, 2 ఎస్టీ యూనిట్లకు రూ.7.56 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో సంపూర్ణత అభియాన్ పథకం

## జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 27 జూన్ సూర్య మేజర్ న్యూస్**

దేశంలోని అత్యంత అభివృద్ధి చెందని ప్రాంతాలలో పురోగతిని అంచనా వేయడానికి నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో 2024 జులై 1 నుండి దేశవ్యాప్తంగా సంపూర్ణత అభియాన్ అనే పథకాన్ని ప్రారంభించనున్నట్లు నీతి ఆయోగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బీవీఆరుబ్రహ్మణ్యం తెలిపారు. గురువారం ఢిల్లీ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియోకాన్ఫిరెన్స్ ద్వారా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ లతో జులై 1 నుండి నిర్వహించనున్న సంపూర్ణత అభియాన్ పథకంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీతిఆయోగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించబడిన ఆరు సూచికలలో సంతృప్తతను సాధించడానికి ఒక ప్రచారాన్ని నిర్వహించడానికి సంపూర్ణత అభియాన్ను



రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం 2024 జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు అంటే మూడు నెలల వరకు జరుగుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా అత్యంత అభివృద్ధి చెందని 112 జిల్లాలను త్వరగా, సమర్థవంతంగా మార్చేందుకు 2018లో ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ ప్రోగ్రామ్ ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారని అన్నారు. దీనినుండి తెలుసుకున్న విషయాల ఆధారంగా 500 బ్లాక్లను కవర్ చేసే ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్స్ 2023 జనవరిలో ప్రారంభించినట్లు తెలిపారు. పౌరుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి, దేశంలోని మారుమూల జిల్లాల్లో పాలనను మెరుగుపరచడంపై దృష్టి సారించాయని తెలిపారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫిరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఉ ద్యానవన ఏడి క్రిష్ణారెడ్డి లతో కలిసి వీడియో కాన్ఫిరెన్స్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పలుశాఖల సహకారంతో సంపూర్ణతా అభియాన్ పథకంలో భాగంగా కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రతి గ్రామంలోని 30 ఏండ్లపైబడిన వారికి డయాబెటిస్, హైపర్టెన్షన్ వంటివాటిపై రోగ నిర్ధారణ పరీక్షలు ఆయా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా గర్భిణుల సంఖ్యను ముందుగానే తెలుసుకుని ప్రాథమిక దశ నుండే వారికి పోషకాహారం, మందులు సరైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ ప్రోగ్రామ్లో భాగంగా జిల్లాలో జూలై 4న కలెక్టర్ కార్యాలయంలో సంపూర్ణత అభియాన్ పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదే రోజున తిర్యాణిలో ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్లో భాగంగా ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీవో రామకృష్ణ, ఇన్చార్జి ముఖ్యప్రణాళికా అధికారి పాపయ్య, ఆస్పిరేషనల్ బ్లాక్ కోఆర్డినేటర్ మణివేల్, తదితరులు పాల్గొన్నారు.

### త్రాగునీటి సరఫరాకు

# అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,జూన్ 27, సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలోని హాజీపూర్ మండలం ఎల్లంపల్లిలో గల శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి త్రాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. గురువారం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, మిషన్ భగీరథ ఇంటెర్వెల్



లను మిషన్ భగీరథ ఈ.ఈ. మధుసూదన్, మున్సిపల్ చైర్పర్సన్ రావుల ఉప్పలయ్యలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి మిషన్ భగీరథ ద్వారా ప్రాజెక్టు పరిధిలోని నివాసాలకు ఎలాంటి అంతరాయం



లేకుండా త్రాగునీటిని సరఫరా చేసేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల కారణంగా ప్రాజెక్టులో నీటిమట్టం తగ్గుతున్నందున మంచిర్యాల, చెన్నూర్ శాసనసభ నియోజకవర్గాలకు త్రాగునీటిని అందించేందుకు మిషన్ భగీరథ ఇంటెర్వెల్ నకు గోదావరి నీటిని సరిపడా అందించడం కొరకు ఎల్లంపల్లి రిజర్వాయర్ నుండి ఇంటెక్వెల్ వరకు కాలువ నిర్మాణ పనులను ప్రభుత్వ ఆదేశాల మేరకు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

### - సోనాల గ్రామం మాజీ సర్పంచ్ చెట్లపల్లి సదానందం



**బోథ్, జూన్ 27,సూర్య మేజర్ న్యూస్** ఇటీవల జెడ్ పి ఎస్ ఎస్ సోనాల పాఠశాలకు పదోన్నతి పై వచ్చిన 14 మంది ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ చెట్లపల్లి సదానందం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సోనాల గ్రామం అంటేనే ఉద్యోగ ఉపాధ్యాయులకు పుట్టినిల్లుగా ఉందని ,అలాంటి గ్రామానికి పదోన్నతి పై రావడం ద్వారా ఉపాధ్యాయులపై మరింత బరువు బాధ్యతలు ఉంటాయని, విద్యార్థులను క్రమశిక్షణకు మారుపేరుగా నిలుపుతూ,అన్ని రకాలుగా విద్యార్థులను సర్వతో ముఖాభివృద్ధి పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేశఘుఖ సచిన్, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిప ఎమ్మెల్యే

**ఇచ్చోడ , జూన్ 27 సూర్య మేజర్ న్యూస్**

ఇచ్చోడ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో గురువారం సిరికొండ మండల కు




చెందిన 10 మంది లబ్ధిదారులకు లక్షల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను స్థానిక శాసనసభ్యులు అనిల్ జాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ బడుగు బలహీన వర్గాల పేదింటి ఆడ బిడ్డల పెళ్లిళ్ల శుభకార్యాలకు అన్నారు అదేవిదంగా సిరికొండ మండల తహశీల్దార్ విజయ్ కుమార్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎంపిపి ప్రీత రెడ్డి, ఇచ్చోడ మండల పార్టీ కన్వీనర్ కృష్ణ రెడ్డి, సిరికొండ మాజీ సర్పంచ్ పెంటన్న, రోహిదాష్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా అమలు కానున్న నూతన చట్టాలు

- నూతన చట్టాలపై ప్రతి ఒక్క పోలీస్ అధికారి అవగాహన కలిగి ఉండాలి
- నూతన చట్టాలపై డీజీపీ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 27 జూన్ సూర్య మేజర్ న్యూస్**




జూలై 1 నుండి అమలు కానున్న నూతన చట్టాలపై తెలంగాణ రాష్ట్ర డీజీపీ రవి గుప్త ప్రతి జిల్లాలోని పోలీసు ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఉన్నతాధికారులు కూడా పాల్గొనడం జరిగింది.డిజిపి మాట్లాడుతూ నూతన చట్టాల పట్ల ప్రతి ఒక్క పోలీస్ అధికారి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జూలై 1 తరువాత కొత్తగా నమోదయ్యే కేసులను కొత్త చట్టాల ప్రకారం రిజిస్టర్ చేయాలని తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలో 100% సిబ్బందికి కొత్త చట్టాల పట్ల అవగాహన శిక్షణ తరగతులు పూర్తి చేయాలని తెలియజేశారు.ఎస్పీ మాట్లాడుతూ జులై 1వ తేది నుండి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,అందుకు అనుగుణంగా కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు.కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత బి ఎన్ ఎస్),భారతీయ నాగరిక్ సురక్ష సంహిత( బి ఎన్ ఎస్ ఎస్),భారతీయ సాక్ష్యా అధినియం-2023 పూర్తి అవగాహన కలిగి ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వహించగలమని,కొత్త చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన రావాలంటే ప్రతి ఒక్కరిలో నేర్చుకోవాలనే తపన ఉన్నప్పుడే సాధ్యం అవుతుందన్నారు. కొత్త చట్టాల అమలు జరిగిన వెంటనే ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమన్నారు.అప్పుడే బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆయా సెక్షన్ల కింద కేసులు నమోదు చేయవచ్చాన్నారు.అరెస్ట్,వాంగ్మూలం నమోదు నందు పాటించవలసిన జాగ్రత్తలు పాటిస్తూ నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు వ్యవహరించవలసిన తీరు,తదితర అంశాలపై కొత్త చట్టాలలో మార్పుల గురించి వివరించారు.భారతన్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ,అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాలను రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు.నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు,విధి విధానాలు,విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని,ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అధికారులు,సిబ్బంది ప్రతి ఒక్కరూ కొత్త చట్టాలను నేర్చుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా ఈ నూతన చట్టాలపై పోలీసు అధికారులకు సిబ్బందికి శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడంలో సమన్వయాధికారిగా వ్యవహరించిన డీసీఆర్బీ సిఐ రమేష్, ఎస్ బి ఎస్సై రామకృష్ణ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో అసిఫాబాద్ డిఎస్పీ సదయ్య, కాగజ్నగర్ డిఎస్పి కరుణాకర్ పాటు జిల్లాలోని సిఐలు పాల్గొనడం జరిగింది.

# జాతీయ రహదారి పనుల్లో నాణ్యతగా చేపట్టాలి

### - ఆర్అండ్ బీ ఈఈ రవీందర్ రెడ్డి

**ముధోల్,జూన్27,సూర్య మేజర్ న్యూస్**

బోధన్ నుండి భైంసా వరకు జరిగే జాతీయ రహదారి పనుల్లో నాణ్యతగా చేపట్టాలని ఆర్అండ్బీ ఈఈ రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో జరుగుతున్న జాతీయ రహదారి పనులను ఆయన పరిశీలించారు. పనులు జరుగుతున్న వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నయాబాదీ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు గురించి చర్చించారు. ప్రస్తుతం ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని రహదారి మధ్యలో ఏర్పాటు చేసే విధంగా చూడాలని గ్రామస్తులు ఈఈని కోరారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు విన్నవించి ఏర్పాటు చేసే విధంగా చూస్తానన్నారు. అదేవిధంగా రహదారి పనుల గురించి కాలనీవాసులు పలు సమస్యలను విన్నవించారు. రహదారి నిర్మాణ పనులు చేస్తున్న అధికారులతో మాట్లాడి చిన్న చిన్న సమస్యలను పరిష్కరించారు. అనంతరం ఈఈ రవీందర్ రెడ్డి రెండు రోజుల్లో పదవీ కాలం ముగియడంతో అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు, గ్రామస్తులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఇందులో సీఐ మల్లేష్, ఎస్సై సాయికిరణ్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహ సమితి కార్యవర్గం ఎన్నిక

**ముథోల్,జూన్27,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముథోల్‌లో గురువారం అంబేద్కర్ విగ్రహ సమితి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జె.ధమ్మపాల్, వైస్ ప్రెసిడెంట్లుగా వాగ్మరే చంద్రకాంత్, లక్ష్మన్ ,జనరల్ సెక్రెటరీగా చందినే గౌతం, జాయింట్ సెక్రటరీగా గడపాలే గంగప్రసాద్, క్యాషియర్‌గా సొన్ కాంబ్లే రాహుల్, జాయింట్ క్యాషియర్‌గా సునీల్, సభ్యులుగా వందేమాతరం, మహరతన్, పాండు, సుదర్శన్, యశ్వంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీసభ్యులు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధనకు అనుకూలంగా నడుచు కుంటామని వారు పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సమితి సభ్యులను శాలువాతో సన్మానించారు.



# పురపాలక సంఘ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**శ్రీరాంపూర్, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ పురపాలక సంఘ అభివృద్ధికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, నస్పూర్ మున్సిపల్ కార్యాలయాన్ని గురువారం సందర్శించిన అనంతరం అన్నారు.మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్, మున్సిపల్ చైర్ పర్సన్ సూరిమిల్ల వేణుతో కలిసి కార్యాలయంలోని వివిధ భాగాలతో పాటు ప్రజాపాలన సేవా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను అధికారులు సమన్వయంతో త్వరితగతిన పూర్తిచేశాలా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వార్డులలో మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటిని అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వీధి దీపాల నిర్వహణ పకడ్బందీగా ఉండేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు పథకాల ఫలాలు అందేలా చూడాలని అన్నారు అన్నారు. డంపింగ్ యార్డ్ ను సందర్శించి ప్రతిరోజు మున్సిపల్ పరిధిలోని ప్రతి ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**బజార్ హత్నూర్ ,జూన్ 27, సూర్య మేజర్ న్యూస్,**

బజార్ హత్నూర్ మండలంలోని కొల్హారి వద్ద నూతనంగా నిర్మిస్తున్న వంతెన పనులను గురువారం బోథ్ శాసన సభ్యులు అనిల్ జాధవ్ పరిశీలించారు.అనంతరం ఆర్ & బి డీ ఈ.ఈ సునిల్‌తో మాట్లాడారు.ఈ పనులను వేగవంతం చేయాలని సూచించారు.అంతర్ రాష్ట్ర రహదారి అయినందున రాకపోకలు ఇక్కడ ఎక్కువ ఉంటాయి.అసలు వర్షా కాలం లబ్ది దారులకు కళ్యాణ లక్ష్మి చెక్‌లను పంపిణీ చేశారు.రెవిన్యూ శాఖ అధికారులు చెక్‌లను ఇవ్వగా ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులు చెక్‌లు అందుకున్నారు.ఆ తరవాత ఎమ్మెల్యే ఆదర్శ పాఠశాలకు వెళ్లి అక్కడ పరిస్థితితులను అధికారులకు అడిగి తెల్సుకొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాజశేఖర్ ఉపాధ్యాయ బృందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచార నేరస్తుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష

**నేరడిగొండ, జూన్ 27,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని శివరాత్రి మహేష్ అనే నేరస్తుడికి అత్యాచార నేరం కింద 20 సంవత్సరాలజైలు శిక్ష పదివేల రూపాయల జరిమానా విధించినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. గత సంవత్సరం 2021 లో జరిగిన అత్యాచార నేరం అప్పటి ఎస్సై భరత సుమన్ కేసు నమోదు చేశారు. డి.ఎస్.పి ఉదయ రెడ్డి సాక్షాదారులను ప్రవేశ పెట్టగా కోర్టులో న్యాయమూర్తి నేరస్తుడికి శిక్ష విధించారు.

# గోధుమ పేట శివారులో జాయింట్ సర్వే నిర్వహించిన అధికారులు



**వేమనపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని గోతంపేట్ శివారులో రెవెన్యూ మరియు ఫారెస్ట్ అధికారులు గురువారం సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణ పల్లి రేంజ్ అధికారి గోవింద్ సర్దార్ మాట్లాడుతూ సర్వే నంబర్ మూడులో పెద్దపెద్ద చెట్లు ఉన్నాయని ఆ భూములు మీ ఎలా అవుతాయని అన్నారు.అందులో ఎవరు సాగుకు లేరు కదా అని గిరిజనులకు వివరించారు.దీనిని జాయింట్ కలెక్టర్ డీ ఎఫ్ వచ్చి ఆ రోజుల్లో జాయిన్ సర్వేలు నిర్వహించారు అని గుర్తు చేశారు.అనంతరం ఎమ్మార్వో రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆ భూములు రెవెన్యూ రికార్డులలో ఉంటే మీకు భూములు చెందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మణ్ ఫారెస్ట్ అధికారులు బేగ్ పోశన్న పోతుగంటి వెంకటి పాల్గొన్నారు.

# అడవి బిడ్డకు అరుధయిన గౌరవం

**బోథ్, జూన్ 27,సూర్య మేజర్ న్యూస్**



ప్రకృతి పచ్చదనాన్ని కప్పుకొని ఎన్నో జలపాతాలను నిలుపుకొన్న అడవుల జిల్లా ఆదిలాబాద్‌లోని బోథ్ మండలం,మారుమూల పల్లె బాబెరా గ్రామానికి చెందిన ఆత్రం సుశీల ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ,మారు మూల ప్రాంతాల ప్రజల్లో, నిరక్షరాస్య జనాల్లో విద్య, వైద్యం, శుభ్రత, మరుగుదొడ్లు, కరోనా వ్యాక్సిన్, మొక్కల పెంపకం, మహిళా సంఘాల నిర్వహన, పొదుపు, గర్భిణీ స్త్రీ ల ఆరోగ్యం గూర్చి,పలు రకాల ప్రభుత్వ పథకాల గూర్చి మాటల ద్వారా, పాటల ద్వారా వివిధ రకాల అవగాహన కలిపిస్తూ, చాలా సంవత్సరంల నుండి అనేక కార్యక్రమంలు చేపడుతూ నేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ పలువురి ప్రశంసలు, ఎన్నో అవార్డులు అందుకుంటున్నారు.గతం లో రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా వచ్చే గృహి అవార్డును అందుకున్నారు.బుధవారం రవీంద్ర భారతి హైదరాబాద్‌లో జరిగిన మక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ‘ గ్లోబల్ అవార్డ్స్ సెలబ్రేషన్ - 2024 ‘ గోల్డెన్ నంది అవార్డులు & గ్లోబల్ ఇన్స్పైర్ అవార్డుల కార్యక్రమంలో ఆత్రం సుశీల ఆమె చేసిన సేవలకు ఫౌండేషన్ వారు గుర్తించి అవార్డును ఇవ్వడం జరిగినది.ఈ సందర్బంగా ఆత్రం సుశీల మాట్లాడుతూ, ఫౌండేషన్ వారికి ధన్యవాదములు తెలియజేస్తూ, ఈ అవార్డ్ రావడం సంతోషంగా ఉంది అలాగే నాపై మరింత బాధ్యత ను పెంచినది అని అన్నారు.

# వికాలంగునికి చేయూతనిచ్చిన ప్రసాద్ గౌడ్

**కడెం,జూన్ 27, సూర్య మేజర్ న్యూస్:**





మాసాయి పేట్ గ్రామానికి చెందిన మానసిక వికలాంగుడు నారి భూమయ్య నివాసముంటున్న ఇళ్ళు పైకప్పు పూర్తిగా చెదిరిపోయింది.దీంతో కురుస్తున్న వర్షాలకు భూమయ్య అందులోనే తడుస్తూ ,జీవనం గడుపుతున్నాడు అనే విషయన్ని గమనించిన స్థానిక సామాజిక కార్యకర్త ముంజ ప్రసాద్ గౌడ్ తాటిపత్రి తీసుకొచ్చి, నారి భూమయ్య ఇంటి పైకప్పు కప్పి మానవత్వం చాటుకున్నాడు. ఈ విషయన్ని తెలుకున్న గ్రామస్తులు ముంజ ప్రసాద్ గౌడ్ నీ అభినందించారు.

# జిల్లాలోని ట్రాన్స్ జెండర్‌లకు గుర్తింపు పత్రాల పంపిణీ

**ఆదిలాబాద్ టౌన్ ,సూర్య మేజర్ న్యూస్**



కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ట్రాన్స్ జెండర్స్ గుర్తింపు కార్డుల కార్యక్రమంలో వారి కోసం వారి హక్కుల పరిరక్షణకై ధ్రువీకరణ పత్రములు జిల్లా పాలనాధికారి రాజార్షి షా ట్రాన్స్ జెండర్స్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పాలన అధికారి మాట్లాడుతూ సమాజంలో వారి పరిరక్షణకై గుర్తింపు కార్డులు అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, ఐసిడిఓ పి ఓ మిల్కా ,జిల్లా సంక్షేమ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# వర్షం కోసం పూజలు చేస్తున్న గ్రామస్తులు



**భైంసా,జూన్ 27, సూర్య మేజర్ న్యూస్**

వర్షాలు మొహం చాటేయడం, పొలాల్లో మొలకలు వాడి పోతుండడంతో చేసేదేమీ లేక రైతులు దేవుని నమ్ముకుని వర్షం కోసం పూజలు నిర్వహిస్తున్నారు. భైంసా మండలంలోని ఇలేగాం గ్రామంలో రైతులు వరణుని కరుణ కోసం పూజలు చేపట్టారు. గ్రామ దేవతల ఆలయాలకు డప్పు వాయిద్యాలతో వెళ్లి దేవత మూర్తులకు జలాభిషేకం చేశారు.

# నీతిఆయోగ్ ప్రతిపాదిత ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమం

- అభివృద్ధి, సంక్షేమానికి చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి జూన్ 27, సూర్య మేజర్ న్యూస్**





నీతిఆయోగ్ ప్రతిపాదిత ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా అభివవృద్ధి, సంక్షేమానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నీతిఆయోగ్ ప్రతిపాదిత ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా ఎంపికైన పెంబి మండలంలో చేపడుతున్న అభివవృద్ధి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నీతిఆయోగ్ ప్రతిపాదిత ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వందశాతం అమలుచేయాలని ఆదేశించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పశుపోషణ, మౌళిక సదుపాయాలు సహా వివిధ అంశాల సంబంధించి వివరాలను కలెక్టర్ సమీక్షించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు శాతం పెంచాలని సూచించారు. కేంద్రాల్లో పోషకాలతో కూడిన నాణ్యమైన భోజనాన్ని చిన్నారులకు అందించాలని, పిల్లల ఎదుగుదల, ఇతర వివరాలను పోషణ ట్రాకర్ లో నమోదు చేయాలన్నారు. అంగాన్వాడీల్లో మరుగుదొడ్లు, త్రాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు. పదవ తరగతి పూర్తయిన విద్యార్థులందరూ పై చదువులకు కళాశాలలలో ప్రవేశాలు పొందేలా ప్రోత్సహించాలన్నారు. మహిళలకు స్వయం ఉపాధికి శిక్షణలు అందించాలని ఆదేశించారు. అభివవృద్ధి పనులకు సంబంధించి వివరాలను శాఖల వారిగా అడిగి తెలుసుకున్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి పెంబి మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఆర్డీవో విజయలక్ష్మి, డిప్యూటి డీఎంహెచ్ వో రాజేందర్, ఎంపీడీవో రమాకాంత్, సీడీపీవో సరిత, ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమ ప్రతినిధి నవీన్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీతండ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

**బెల్లంపల్లి టౌన్ జూన్ 27 సూర్య మేజర్ న్యూస్**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల జిల్లా తాళ్ళ గురజాల పోలీస్ స్టేషన్ పరిధిలో గల లంబాడీతండ గ్రామంలో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ అదేశాల మేరకు,మంచిర్యాల డి.సి.పి భాస్కర్ పర్యవేక్షణలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడమైనది.నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజల రక్షణ,భద్రత పోలీస్ బాధ్యత అని,కాలనీలో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని,యువత చెడు అలవాట్లకు గంజాయి,మద్యం, డ్రగ్స్‌లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.కాలనీ లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్‌కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్‌లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు.కాలనీలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాల నివారణ,ఆత్మ హత్యలు, లైంగిక వేదింపులు, గంజాయి వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాల పై , వివిధ చట్టాలపై ప్రజలను చైతన్యం చేస్తూ ,షీ టీమ్ , డయల్ 100 గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సి.ఐ. అఫ్జలొద్దిన్‌తో పాటు సర్కిల్ ఏస్.ఐ లు నరేష్, రమేష్, ప్రసాద్ ,పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.





# హరిమూర్తి పెట్రోల్ బంక్ లో పెట్రోల్ కు బదులు నీళ్ళు

- ఇబ్బందులు పడ్డ వినియోగదారులు
- నష్టపరిహారం అందజేసిన యాజమాన్యం

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్**





పట్టణంలోని హరిమూర్తి పెట్రోల్ బంక్‌లో గురువారం ఉదయం పెట్రోల్ పోయియించుకున్న వినియోగదారులకు పెట్రోల్ కు బదులుగా నీళ్లు రావడంతో అక్కడున్న సిబ్బందిని నిలదీశారు. దాంతో బంక్ యాజమాన్యం బంక్ ను మూసేసి ఇబ్బందులు పడ్డ వినియోగదారులకు నష్టపరిహారం అందజేశారు. నిజామాబాద్ కంపెనీ నుండి సేల్స్, టెక్నికల్ ఆఫీసర్స్ వచ్చి శాంపిల్స్ సేకరించారు. వర్షకాలం అయినందున ఎక్కడైనా లీకేజీ ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు.

### విచారణ చేస్తున్నాం...

**- హెచ్ పీ కంపెనీ సేల్స్ ఆఫీసర్స్ రాజకుమార్**

పెట్రోల్ ట్యాంక్ లో వాటర్ ఎక్కడి నుండి వచ్చిందనేది టెక్నికల్ ఆఫీసర్స్ చెక్ చేస్తున్నారు. శాంపిల్స్ సేకరించాం. వాటర్ ఎలా వచ్చిందనే దానిపై విచారణ చేస్తాం.

## రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించేలా చర్యలు చేపట్టాలి..జిఎం మనోహర్

**మందమర్రి టౌన్, జూన్27, సూర్య మేజర్ న్యూస్.**



మందమర్రి ఏరియాలోని భూగర్భ గనులు, ఉపరితల గనులలో రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించేలా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు ఏరియా జిఎం ఏ మనోహర్ సూచించారు. గురువారం ఏరియా జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏరియాలోని అన్ని గనుల ఏజెంట్లు, మేనేజర్లు, రక్షణ అధికారులు, రక్షణ విభాగాల సిబ్బందితో జిఎం మనోహర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియాలోని భూగర్భ గనులలో, ఉపరితల గనులలో తీసుకోవాల్సిన రక్షణ జాగ్రత్తలపై ఏజెంట్లతో, గనుల మేజర్లతో, రక్షణ అధికారులతో, రక్షణ విభాగం సిబ్బందితో చర్చించి, రక్షణ విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై క్లుప్తంగా తగిన సలహాలు సూచనలను జిఎం వారికి అందించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం రఘుకుమార్, ఏరియా రక్షణ అధికారి రవీందర్, ఏజెంట్లు, గనుల మేనేజర్లు, రక్షణ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల పెరుగుదల పర్యవేక్షణ మేళా

**ఖానాపూర్ రూరల్ జూన్ 27 సూర్య మేజర్ న్యూస్**



ఖానాపూర్ పట్టణం లోని 12వ వార్డు సుభాష్ నగర్ కాలనీలో మున్సిపల్ కౌన్సిలర్ పౌజియ షబ్బీర్ పాషా ఆధ్వర్యంలో కాలనీ లోని 2 అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల వయసుకు అనుగుణంగా ఎత్తు ,బరువు పెరుగుదల పర్యవేక్షణ మేళా కార్యక్రమం నిర్వహించి ఎత్తుకు సరిపడా బరువు పెరగని పిల్లలకు పోషకాహారం పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు షబ్బీర్ పాషా ,అంగన్వాడీ కేంద్రం టీచర్లు సరోజ ,మమత ,ఆశ వర్కర్ పుష్ప ,మెప్మా నారాయణ ,మహిళ స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు సరోజ ,శారదా ,రాణి , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అక్రమ డిప్యూటేషన్లను ను రద్దు చేయాలి

**... జాదవ్ వెంకట్ రావ్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు**

**ఖానాపూర్ టౌన్ జూన్ 27 సూర్య మేజర్ న్యూస్**



ఆశ్రమ పాఠశాలల్లో కొనసాగుతున్న అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారికి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాదవ్ వెంకట్ రావ్ మాట్లాడినారు. అక్రమ డిప్యూటేషన్లను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆశ్రమం పాఠశాలల్లో ఎన్నో సమస్యలు ఉన్న వాటిని పట్టించుకోకుండా, ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై బదిలీ చేయడం ఏమిటని అన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి అన్నారు. బాలికల పాఠశాలలో మహిళా టీచర్ల నే నియమించాలని, నాణ్యమైన విద్యను అందించాలని, గిరిజన స్పోర్ట్ స్కూల్స్ ను మంజూరు చేయాలని, సి ఆర్ టి లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సి ఆర్ టి లకు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు, దినసరి వేతన ఉద్యోగులకు ప్రతినెల 1వ తేదీన జీతం ఇవ్వాలని కోరారు.

## గ్రామాల్లో సామాజిక తనిఖీలు ప్రారంభం



**జైనూర్ జూన్27 సూర్య మేజర్ న్యూస్**

జైనూర్ మండలంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను తనిఖీ చేసేందుకు సామాజిక తనిఖీ బృందాలు మండలానికి వచ్చాయి. వారికి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంపీఓ శివకుమార్ సమావేశం నిర్వహించి సామాజిక తనిఖీలపై దిశా నిర్దేశం చేశారు. సామాజిక తనిఖీ బృందాలు గురువారం మండలంలోని 13 గ్రామపంచాయతీలకు వెళ్లారు. తనిఖీలకు ముందు గ్రామాల్లో తనిఖీ బృందాలు అవగాహన ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆ గ్రామాల్లో చేపట్టిన పనులను పరిశీలించి తనిఖీలు ప్రారంభించారు. మండలంలో 26 గ్రామ పంచాయతీలు ఉండగా మొదటి రోజు 13 గ్రామపంచాయతీలో తనిఖీలు ప్రారంభించినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఈ తనిఖీల్లో సామాజిక తనఖీ బృందం ఎస్ఆర్పిలు రాఘవులు, రంజిత్, ఈజీఎస్ ఈసీ అంకుష్ డి ఆర్ పి లు, వి ఎస్ ఏ లు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

### పెట్రోల్ బంక్ ఆపరేటర్లకు
## వేతనాలు పెంచాలని పిఓ కు విన్నతి



**జైనూర్ జూన్27 సూర్య మేజర్ న్యూస్**

జైనూర్, ఉమ్మడి జిల్లాలో ఐటీడీఏ ద్వారా నడుస్తున్న జిసిసి పెట్రోల్ బంకుల్లో పనిచేస్తున్న ఫిల్లింగ్ ఆపరేటర్లకు వేతనాలు పెంచాలని గురువారం ఉట్నూర్ ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తకు తన చాంబర్లో కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు ఫిల్లింగ్ ఆపరేటర్లు తెలిపారు. ప్రస్తుతం ఆపరేటర్లకు నెలకు 8500 రూపాయలు ఇస్తున్నారని అవి కుటుంబ పోషణకు సరిపోక ఇబ్బందులు పడుతున్నామని కనీసం 15 వేల రూపాయల వేతనం పెంచి ఇవ్వాలని వారు ఇచ్చిన వినతి పత్రంలో కోరినట్లు వారు తెలిపారు. జిసిసి పెట్రోల్ బంక్ లో ఆపరేటర్ల నియమించి ఐదు సంవత్సరాలు గడిచిన అపాయింట్మెంట్ పత్రాలు ఇవ్వలేదని, నాకు ఎలాంటి ఐడీ కార్డులు ఇవ్వలేదని ఆపరేటర్లకు టీ ఒకపూట భోజనం కల్పించాలని తదితర డిమాండ్లతో వినతిపత్రం ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఐటీడీఏ పీవోకు కలిసిన వారిలో ఉమ్మడి జిల్లాలోని జైనూర్ ఉట్నూర్ ఇంద్రవెల్లి,ఇచ్చోడ తదితర మండలాల ఫిల్లింగ్ ఆపరేటర్లు పాల్గొన్నట్లు తెలిపారు.

### వర్షం కోసం కప్పతల్లి ఆటలు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 27 జూన్ సూర్య మేజర్ న్యూస్**

వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ గురువారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా అగ్రి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కప్పతల్లి ఆడారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కప్పతల్లి ఆట నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరువాక ప్రారంభించి పంట చేలల్లో విత్తనాలు విత్తుకొని రైతన్నలు వర్షం కోసం ఎదురుచూస్తున్నరని, జిల్లాలో గత కొద్ది రోజులుగా వర్షాలు కురవకపోవడంతో రైతులంతా ఆందోళన చెందుతున్నారన్నారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ కప్పతల్లి ఆట ఆడడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జిల్లా అగ్రి ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కవ్వాల మహేందర్, ఉపాధ్యక్షులు కొండ తిరుపతి, నరేష్,నరేందర్ రాజు సురేష్ ప్రణయ్ రమేష్ సంతోష్ సునీల్ ఆనంద్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమే
### - ప్రిన్సిపాల్‌కు శాలువాతో సన్మాన కార్యక్రమం

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్**

ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బదిలీ సహజమేనని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్సిఓ గోపీచంద్ నాయక్ అన్నారు. గురువారం మహాత్మ జ్యోతిబాపూలే కళాశాల,పాఠశాల ప్రిన్సిపల్ గౌతమ్ కుమార్ రెడ్డి హైదరాబాదుకు బదిలీ అయిన సందర్భంలో పాఠశాలలోఘనంగా పూలమాలలు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆర్ సి ఓ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఉద్యోగి తాను పనిచేసే చోటా పనిచేసే సమయంలో



మంచి గుర్తింపు తెచ్చుకున్నప్పుడు జీవితాంతం గుర్తుండిపోతారని తెలిపారు. ముఖ్యంగా ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల లో కెల్లా గొప్పదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. గౌతమ్ కుమార్ రెడ్డి చిన్న వయసులోనే గ్రూపు-1 అధికారిగా ఎంపికై ప్రిన్సిపాల్ తో పాటు ఆర్సిఓగా పనిచేయడం అతని యొక్క మేధా సంపత్తికి నిదర్శనం అన్నారు. గురుకుల పాఠశాలలో ఐదున్నర సంవత్సరాలు పని చేసిన కాలంలో పదవ తరగతి పాటు ఇంటర్మీడియట్లో కూడా 100కు 100% ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయ సిబ్బందితో అహర్నిశలు శ్రమించాడని తెలిపారు.



పనిచేసే చోట కాకుండా కరీంనగర్ జిల్లాలో కూడా ఆర్సిఓ గా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్నాడని గుర్తు చేశారు. అనంతరం గౌతమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నేను పని చేసినంత కాలం నాకు సహకరించిన ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించడమే కాకుండా నాకు చాలా పేరు తెచ్చి పెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నేను లేకున్నా కూడా ఈ పాఠశాలకు ఉపాధ్యాయ సిబ్బంది వచ్చిన ప్రిన్సిపల్ కు సహకరించి పేరు తీసుకొచ్చేలా శ్రమించాలని సూచించారు. అనంతరం ఇదే కళాశాలలో గ్రేడ్ వన్ లెక్చరర్ గా పనిచేసిన సంగీత మేడంకు కూడా గ్రేడ్ వన్ ప్రిన్సిపాల్ గా జైనథ్ పాఠశాలకు బదిలీ అయిన సందర్భంగా ఆమెను కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

### బసవతారకం హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో
### మహిళలకు ప్రత్యేక క్యాంపు

**రామకృష్ణాపూర్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్.**

బసవతారకం హాస్పిటల్,హైదరాబాద్ వారు సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ నందు 45 సంవత్సరాలు దాటిన మహిళ ఉద్యోగులకు, ఉద్యోగుల యొక్క మహిళ డిపెండెంట్స్ కి బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంపును శుక్రవారం నిర్వహించబోతున్నారు. ఈ క్యాంపు మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ చేతుల మీదుగా రేపు శుక్రవారం ఉదయం 9:00 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని కావున ఈ అవకాశాన్ని 45 సంవత్సరాలు దాటిన మహిళలు సద్వినియోగపరుచుకోవాలని సింగరేణి యాజమాన్యం పత్రికా ప్రకటన ద్వారా తెలియపరచడం జరిగింది.



## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి
### - సీఐ కే శశిధర్ రెడ్డి

**మందమర్రి టౌన్, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్.**

విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మందమర్రి సర్కిల్ సీఐ కే శశిధర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం మందమర్రి పట్టణంలోని ప్రభుత్వ జెడ్పిఎస్ఎస్(బాలుర) పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి హాజరై విద్యార్థులకు నోట్



పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో చందివి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. సమయపాలన, కార్యదీక్షత వంటి లక్షణాలు అలవర్చుకుని పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రజలకు సేవ భావంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులను సీఐ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్ మాట్లాడుతూ యువత చెడు మార్గంలో వెళ్లకుండా,



మంచివైపు ప్రయాణిస్తూ, మంచిగా చదువుకుంటూ, ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరిలో సేవాభావం ఉండాలని, తోటి వారికి చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, కార్యదర్శి గాండ్ల సంజీవ్, పట్టణ అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్, సభ్యుడు ఎండి జావిద్ పాషా, సుందర్, అజయ్, లోబో, చింటూ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



**రామకృష్ణాపూర్, జూన్ 26, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ ను శుక్రవారం సాయంత్రం బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆకస్మిక తనిఖీ చేసిన సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది, ప్రజలకు సత్వరమైన న్యాయం జరిగేలా చూడాలని అలాగే పోలీస్ స్టేషన్ రికార్డ్స్ చెక్ చేయడం జరిగింది.



## జిల్లా నూతన సంవత్సర వార్షిక రుణ ప్రణాళిక పోస్టర్ ప్రారంభించిన జిల్లా పాలన అధికారి

ఆదిలాబాద్ టౌన్ సూర్య మేజర్ న్యూస్



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళ శక్తి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసే లక్ష్యాన్ని సాధించేందుకు వీలుగా సమగ్ర కార్యచరణ ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని జిల్లా పాలన అధికారి రాజార్షి షా అన్నారు.మహిళ ఉన్నతి తెలంగాణ ప్రగతి లక్ష్యంతో వచ్చే ఐదేళ్లలో మహిళలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళా శక్తి ద్వారా 15 రకాల కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు.గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంకులు సాధించిన విజయాలను వివరాలను తెలిపారు. కలెక్టర్ వ్యక్తిగత బ్యాంకులవారీగా శాఖల వారీగా సమీక్షించారు. బ్యాంకులకు ఇచ్చిన మహిళా శక్తి లక్ష్యాలను సాధించాలని వివరించారు.ఇందులో భాగంగా బ్యాంకుల నుండి రుణాలు సకాలంలో అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రసాద్ ,డిడిఎం నాబార్డు పిడి డిఆర్డిఏ సాయన్న ,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలో ఎంపిక కోసం పోటీలు

నిర్మల్ జూన్ 27, సూర్య మేజర్ న్యూస్

నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశం కోసం గురువారం జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో క్రీడా పాఠశాలల ఎంపిక పోటీలను నిర్వహించినట్లు జిల్లా క్రీడల అధికారి నఫే ఖాన్ తెలిపారు. పోటీలకు 50 మంది విద్యార్థులు పాల్గొనగా 20 బాలురు, 20 బాలికలను రాష్ట్రస్థాయికి ఎంపిక



చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను వేధిస్తే ఫిర్యాదు చేయండి

నిర్మల్ జూన్ 27, సూర్య మేజర్ న్యూస్

మహిళలను, చిన్నారులను, విద్యార్థులను, యువతులను ఎవరైనా వేధించినట్లైతే వెంటనే షీ టీం పోలీసులకు ఫిర్యాదు చేయాలని పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు గురువారం నిర్మల్ పట్టణంలోని ఈద్గాం ఉన్నత పాఠశాలలో షీ టీం సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.పోలీసులు అందిస్తున్న సేవలను విద్యార్థులకు వివరించారు. బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, సోషల్ మీడియాపై అవగాహన కల్పించారు.

## జనాభా నియంత్రణ పద్ధతులపై అవగాహన సదస్సు

మందమర్రి టౌన్, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్.జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పట్టణంలోని దీపక్ నగర్ ఏఎన్ఎమ్‌లకు, సూపర్వైజర్లకు కుటుంబ నియంత్రణ,లింగ సమానత్వం, బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా మాత శిశు సంక్షేమ అధికారిని డాక్టర్ నీరజ హాజరై మాట్లాడుతూ జనాభా నియంత్రణ కోరకు తాత్కాలిక, శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించాలని సూచించారు. గర్భవతులకు సంబంధించిన అన్ని అంశాలను యాప్లో పొందుపరచాలని, వైద్య పరీక్షలు నిర్వహించే సమయంలో, ఏదైనా తీవ్రమైన సమస్యలు గుర్తించిన వెంటనే వారిని ఎంట్రీ చేసి, ప్రత్యేక సంరక్షణ తీసుకోవాలన్నారు. మాత శిశు సంరక్షణ అంశంలో డిజిటల్ యాప్‌లో సరైన విధానంలో ఎంట్రీ చేయాలని,ఎలాంటి తప్పులు జరగకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రమేష్, డాక్టర్ మానస,సిహెచ్‌ఓ కే గంగాధర్, హెల్త్ సూపర్వైజర్ విజయ, ఎంఎల్హెచ్‌పిలు,స్టాఫ్ నర్స్ రేవతి, ఫార్మసిస్ట్ ప్రవంతి, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి ఇలా ఉంటే ఇళ్లలోకి వెళ్ళేది ఎలా బతుకు బండి సాగేదెలా ?




నిర్మల్ జూన్ 27, సూర్య మేజర్ న్యూస్

నిర్మల్ పట్టణంలోని బంగల్ పేట్ సమీపంలో గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మహాలక్ష్మి ఆలయ సమీపంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు వెళ్లే రహదారి తొలకరి జల్లులకు చిత్తడిగా మారిందని ఈ దారి గుండా ఇండ్లలోకి వెళ్లాలంటే నరకయాతన అనుభవిస్తున్నారు.ఆటోలు వెళ్ళక.. నడుచుకుంటూ వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నామని అధికారులు వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు. పట్టణంలో సర్వే నిర్వహించి చూస్తే దాదాపు కాలనీలు అన్నీ ఇదే హైటెక్ పరిస్థితి.శాంతినగర్ ,ఇందిరమ్మ కాలనీ పరిస్థితి గడిచిన గత రెండు సంవత్సరాలనుండి ఆగమ్యగోచరపరిస్థితి.అధికారులకు విజ్ఞప్తి చేసి చేసి విసిగిపోయారు. అధికారుల దృష్టికి వచ్చిన ప్రతిసారి రావడం చూసి పరామర్శించి ఫోటోలు దిగడం వాగ్దానాలు చేయడం పరిపాటి.సమస్య పరిష్కరించిన పాపానాపోలేరు.ఇది ఇలాగే కొనసాగితే ఎలా!! పరిష్కారమార్గం లేదా వీరిగోడు వినిపించుకునే నాథుడే లేడా ?

## నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి:ఎస్పీ

నిర్మల్ జూన్ 27 సూర్య మేజర్ న్యూస్



దేశవ్యాప్తంగా జులై 1 నుంచి అమలు కానున్న నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం నూతన చట్టాలపై పోలీసులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే సమర్థవంతంగా విధులు నిర్వహించగలమని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## స్వామీజీపై కుట్రలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నిర్మల్ జూన్ 27, సూర్య మేజర్ న్యూస్

నిర్మల్ జిల్లా కేంద్రంలో బంగల్ పేట్ రాజశ్యామలా దేవి పీఠం గురూజీ కృష్ణ స్వామీజీపై వచ్చిన ఆరోపణలు ఖండిస్తూ భక్తులు పట్టణ పోలీస్ స్టేషన్ ముందు నిరసన చేపట్టారు. స్వామీజీపై కొందరు కక్ష పూరితంగా కుట్రలు చేస్తూ సోషల్ మీడియాలో భక్తులను వేధిస్తున్నట్లు అసత్య ప్రచారాలు చేశారని పేర్కొన్నారు. అనంతరం సీఐకి వినతి పత్రం అందజేసి అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## నిట్ పేపర్ లీక్ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

మందమర్రి టౌన్, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్.

పేపర్ లీకేజీ వలన నష్టపోయిన విద్యార్థులకు యువజన కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలుపుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు బివి శ్రీనివాస్ ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో తెలంగాణ నుండి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు, మందమర్రి పట్టణానికి చెందిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన తీసుకోవాలని, దోషులను న్యాయస్థానం ముందు నిలబెట్టి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలని, మరల పరీక్షల ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పరీక్షలు తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## బొగ్గు గని కార్మికుల సమస్యల పరిష్కారానికి అపెక్స్ జెసిసి సమావేశం

- అపెక్స్ సమావేశంలో పాల్గొన్న బిఎంఎస్ నేత లక్ష్మారెడ్డి

మందమర్రి టౌన్, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్.

దేశ వ్యాప్త బొగ్గు గని కార్మికుల సమస్యల పరిష్కారానికి కోలిండియా యాజమాన్యం కలకత్తాలో గురువారం అపెక్స్ జెసిసి సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్య ప్రతినిధులు, ఏఐటియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్ కార్మిక సంఘాల నాయకులతో పాటు బిఎమ్ఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి హాజరై, సమావేశం దృష్టికి పలు అంశాలను తీసుకువెళ్లారని బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య తెలిపారు. ఈ సందర్భంగా అపెక్స్ జెసిసి సమావేశంలో బిఎంఎస్ ప్రస్తావించిన అంశాలను సత్తయ్య వివరిస్తూ కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు, వార్షిక పిఎల్ఆర్ బోనస్, బయోమెట్రిక్ హాజరు, కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయాలు, సామాజిక భద్రత మొదలైనవి కల్పించాలని తెలిపారు. గనులలో ప్రమాదాలను నివారించడానికి మైనింగ్ ప్రాంతంలో భద్రతా చర్యలు ఖచ్చితంగా అమలు చేయాలని, గనుల్లో బార్డర్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, ఓసిఎం లలో తేలికపాటి వాహనాలకు, భారీ వాహనాలకు వేర్వేరుగా రోడ్లు వేయాలని కోరామని తెలిపారు. కంపెనీ యంత్రాల మరమ్మత్తు నిర్వహణపై దృష్టి పెట్టాలని, సేకరించిన భూమిలో ఎక్కువ భాగాన్ని డిపార్ట్‌మెంటల్ కార్మికుల ఉత్పత్తికి ఉపయోగించాలన్నారు. ఎన్ఇసి లో మూసివేసిన మరో గనిని త్వరలో తెరవాలని, గౌహతిలో ప్రస్తుతం ఉన్న భవనాన్ని పునరుద్ధరించి, శిక్షణా సంస్థగా అభివృద్ధి చేయాలన్నారు. కోలిండియా అన్ని అనుబంధ కంపెనీలలో బహుళ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మించాలని, రెఫరల్ ఆసుపత్రులలో క్యాష్ లెస్ ట్రీట్మెంట్ సౌకర్యం కల్పించాలన్నారు. అన్ని కంపెనీలలో సర్వత్ర వెరిఫికేషన్, పారిశ్రామిక సంబంధాలు మొదలైన వాటి ఏకరూప వ్యవస్థను చేయాలని తెలిపారు. పర్యవేక్షక సిబ్బంది పదోన్నతికి సంబంధించిన విధానాన్ని ఏరియా స్థాయిలో కాకుండా కంపెనీ స్థాయిలో అభివృద్ధి చేయాలన్నారు. కరోనా సమయంలో మూసివేయబడిన అన్ని పాత హాలిడే హోమ్‌లను పునరుద్ధరించాలని, అదేవిధంగా అయోధ్య, వారణాసి, తిరుపతి, కన్యాకుమారి మొదలైన ధార్మిక ప్రదేశాలలో కొత్త హాలిడే హోమ్‌లను తెరవాలని కోరామని తెలిపారు.

## తీమందమర్రి మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకై ఉద్యమం

- ఎన్నికల సాధన జేఏసీ ఆధ్వర్యంలో ఐక్య పోరాటం

మందమర్రి టౌన్, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్: రాష్ట్రంలోని గిరిజన ప్రాంతంలో ఉన్న మందమర్రి మున్సిపాలిటీకి తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వం అందుకు సంబంధించిన ప్రక్రియను చేపట్టాలని డిమాండ్ చేస్తూ పట్టణ ఎన్నికల సాధన జేఏసీ నాయకులు సమర శంఖం పూరించారు. గురువారం సింగరేణి మైదానంలో నిర్వహించిన సమావేశంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ మందమర్రి పట్టణంలోని ఎన్నికల సాధన జేఏసీ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణ ధ్యేయంగా నిర్వహించు ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎన్నికల సాధన జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు పట్టణంలోని అంగడి బజార్ పద్మశాలి భవనంలో జూన్ 30న రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని,ఇట్టి సమావేశంలో పట్టణ మున్సిపాలిటీకి ఎన్నికలు జరగపోవడానికి కారణాలు,ఎన్నికలు జరగాలంటే ఏమి చేయాలనే అంశాలపై క్షుణ్ణంగా చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి పట్టణంలోని పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు,కార్మిక సంఘాలు,మేధావులు, ప్రజాసంఘాలు,స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థి,యువజన సంఘాలతో పాటు ప్రతి ఒక్కరు రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరై,సమావేశాన్ని విజయవంతం చేయాలని పట్టణ ఎన్నికల సాధన జేఏసీ కోరారు.ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు రమేష్,శ్రీనాథ్‌చారి,అరుణ్ కుమార్,భీమ్ సేన్,ఎండి ముజాహిద్,తిరుపతి,శేఖర్,శ్రీనివాస్,సోనాల్‌శర్మ, ఊరు మందమర్రి, ఊరు రామకృష్ణాపూర్, నార్లపూర్ గ్రామ యువకులు, మందమర్రి పట్టణ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.